ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editor: 1—72127
Office: 7 Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి
క్లాసిఫైడ్ 249 సెం.మీ. వరకు సెం.మీ. రు 4-00
కంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు 3-00
టెండర్లు, కోర్టునోటీసులు " 5-00
కంపెనీ అర్టికిల్స్ సెం.మీ. రు. 4-00
డిస్ప్లే: క్లాసిఫైడ్ రు 30/-
కంట్రాక్టు 120 డిస్ప్లేస్ - 12 నెలలు రు. 25/-
(సర్‌చార్జి 10% అదనం)
వివరాలకు:- అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర.)

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరముగ్యారంటీ * ఫోన్: 72247 - గ్రామ్: TEXMOTOR
నకలీలనుండి మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ 43 129, సోమాజిగూడ, సికింద్రాబాద్ 3

సంపుటి 12 : సంచిక 67 * సికిందరాబాద్ 8—12—1971 బుధవారం * 6 పేజీలు : 16 పైసలు

తూర్పురంగంలో జెస్సూర్, సిల్హెట్ పతనం

శత్రువుకు తీవ్రంగా నష్టాలను కలిగించి చాంబ్ నుండి మనదళాల ఉపసంహరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 7 (పి.టి.ఐ.,యు.ఎన్.ఐ.)

బంగ్లాదేశ్‌లో ముక్తివాహినితో బుజంబుజం కలిపి పోరాటం సాగిస్తున్న మన దళాలు జెస్సూర్, సిల్హెట్ మరికొన్ని పట్టణాలను స్వాధీనం చేసుకొన్నాయి.

బంగ్లాదేశ్‌లోని మూడు ప్రధాన పాక్ సైనిక కేంద్రాలలో జెస్సూర్ కంటోన్మెంట్ పతనం కావడంతో ఇక మిగిలిన ఢాకా, కొమిల్లా కేంద్రాలు లక్ష్యంగా మనదళాలు పురోగమిస్తున్నాయి.

పాకిస్తానీయులు వెన్నిచ్చి పారిపోతున్నకనీ నిన్న రాత్రినుండి పాకిస్తానీదళాల ఉపసంహరణ మరింతవేగంగా జరుగుతున్నదనీ అధికార వర్గవిధి ఒకరు చెప్పారు.

జెస్సోర్, జెస్సూర్‌లనుండి తమదళాల ఉపసంహరణ ఎరిగిందనీ, బ్రాహ్మణ బారియానుండికూడా ఇదేవిధమైన వార్తలు వస్తున్నాయనీ. పరిస్థితి అయోమయంగా ఉన్నదనీ పాకిస్తాన్ రేడియో స్వయంగా నిజాన్ని ఒప్పుకున్నది.

పశ్చిమరంగంలోని చాంబ్ ప్రాంతంలో శత్రువుకు తీవ్రనష్టాలు కలిగించి, మన సైన్యాలు మాన్సాకర్‌తాలి అనే నది తూర్పు తీరానికి తిరిగి వచ్చాయి.

ఒక డివిజన్ సంఖ్యలో వచ్చిన దళాలు మూడు బ్రిగేడుల సాయుధ శకటాలు ఇంకా అనేక శస్త్రాలతో పాకిస్తాన్ దాడివద్ద పోరాటం సాగిస్తోంది. మన సైన్యాలు ఈ పోరాటంలో 93 పాకిస్తానీ టాంకులను ధ్వంసం చేశాయి. మనకు కూడా ఇక్కడ 15 టాంకులు నష్టమైనవి.

కాశ్మీర్ పట్టణం పూంచ్-కాశ్మీర్‌లో మనతో పరకూ యుద్ధ విరమణ రేఖగా ఉన్న వచ్చిన వాద్దుకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్నది.

సింధ్ ప్రాంతంలో మన సైన్యాలు బ్రాహ్మణ వరకు ముందుకు వచ్చాయి. నాగర్‌నర్కార్ తూర్పున ఉన్న "జలేల్" అనే పాకిస్తానీ చౌకీని కూడా మన సైనికులు స్వాధీనం చేసుకున్నారు.

కరాచీ రావల్పిండి నగరాలలో సైనిక సౌధాలపై మన విమానాలు నేడు కూడా దాడులు సాగించాయి. ఇటీవల సిల్హెట్‌ని ఖాళీ చేయించడానికి సమితి విమానాలు వస్తున్న పరిస్థితిదృష్ట్యా బంగ్లాదేశ్‌లోని ప్రాంతాలపై మన విమానాలు నేడు పెద్దగా దాడులు జరపలేదు.

చాంబ్ ప్రాంతంలో తమ వచ్చిన దళాలకు తోడుగా జరిపిన విమాన దాడులు తప్పించి పాకిస్తాన్ విమానాలు కూడా నేడు పశ్చిమ చెప్పుకోతగినదాడులు జరపలేదు.

బార్డర్ జిల్లాలోని మాదాపాడ్ వాకీ స్పాటి కాంటర్ జెట్ విమానమొకటి దానిని ఐ ఎఫ్ ఏ విమానం కూల్చివేసింది.

దిత్వాల్ సమీపంలో ఆక్రమిత కాశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలను మన దళాలు విముక్తం చేశాయి.

జమ్మూలోని సాంబానుండి పంజాబ్‌లోని మధుపూర్ వరకు ప్రాంతంలో ఇప్పటి పాకిస్తానీ చౌకీలను మన దళాలు ఆక్రమించుకొన్నాయి.

బంగ్లాదేశ్ రేవులపై భారీయెత్తున మన నౌకాదళం దాడులు జరిపింది.

మోంగ్లానుండి, ఖుల్నానుండి పాకిస్తాన్ దళాలు వైదొలగినట్లు మన వైమానికదళ అధికారులు పరిశీలించారు.

భారత సేనలూ ముక్తివాహినీ దళాలూ కలసి బంగ్లాదేశ్‌లోని వివిధ రంగాలలో పాకిస్తానీ సేనలను ఓడుగా దెబ్బతీస్తూ, రక్షణస్థావరాలను వశపరచుకుంటూ మనుముందుకు సాగిపోతున్నాయి.

మధ్య రంగంలో మన సైనికులూ ముక్తివాహినీ దళాలూ కలసి మీహార్‌పూర్ అనే నల్‌డివిజనల్ పట్టణం నుండి పాక్ బలాలను గెంటివేసాయి. ఆ దాడిలో తట్టుకోలేక కీలకమైన ఆ పట్టణాన్ని వదలి వచ్చినది ప్రాంతంలోని కుమిల్లా, చౌదాంగా దిశలో పాక్ సేనలు పలాయనం చిత్తగించాయి. నేడు అక్కడి కూడా నిలువలేక నదీ సమీపానికి తిరోగమించాయి.

గతరాత్రి మీహార్‌పూర్‌ను విముక్తి చేయడంతో పాటు కలియాగంజ్ నుండి ఒక శక్తిగా కదలి కమ్యూనికేషన్ కేంద్రమైన జెస్సోర్ పట్టణానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరానికి చేరుకున్నారు. కమ్యూనికేషన్ సౌకర్యాల దృష్ట్యా ప్రధానమైన ఆ కేంద్రం జెస్సోర్ పట్టణం జెస్సోర్ కంటోన్మెంట్‌కు ఉత్తర దిశలోనున్నది.

ఉత్తర ప్రాంతంలో నిరాంగ్‌పూర్ జిల్లా లాల్‌మొనిర్‌హాట్ విమానాశ్రయాన్ని చేరడం ఆగ్నేయ రంగంలోని కొమిల్లా కంటోన్మెంట్‌లోను, పట్టణంలో నూ ఉన్న పాక్ బలాలను ఏకాకులను చేయడం గత ఇరవైనాలుగు గంటలలో వనబలాలు సాధించిన విజయాలలో గణనీయమైనవని తూర్పుగంగ పాయధ బలాల ప్రధానాధికారి మేజర్ జనరల్ జాకోబ్ నేడు ఉదయం ఇక్కడ చెప్పారు.

ఆఖరాదీడుగా ఢాకాకు అతిముఖంగా పరోక్షమనూ మారిపథ్యంలోని బ్రాహ్మణ్‌బారియా బ్రెహ్మణ్‌బారియా ఢాకాకు దక్షిణ దిశలోని లాంగిబందర్‌పట్టణాన్ని శత్రు బలాలను మన సైనికులు నిలవేసి యుద్ధానికి తలపడ్డారు.

లక్ష్మీనుండి లాండ్‌పూర్‌కు ఆక్రమణ

(మిగతా 2వ పేజీలో)

మరో ఆరు నౌకలు మన స్వాధీనం

విశాఖపట్నం, డిసెంబర్ 7 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్ ప్రభుత్వం పనుపున బయలుదేరి వెడుతున్న మరి ఆరు నౌకలను తూర్పు నౌకాదళం నిన్న రాత్రి ఆపివేసిందని ఈస్టర్న్ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ ఎస్ కృష్ణన్ విశాఖపట్నంలో చెప్పారు.

ఆపివేసిన నౌకలను కలకత్తాకు పంపించామనీ బంగాళాఖాతంలో ఇంతవరకు ఈ విధంగా ఆపివేయబడిన నౌకల సంఖ్య ఎనిమిదికి పెరిగింది. మిగతా రెండు నౌకలను నిన్న ఆపివేసారు.

చిట్టగాంగ్ నౌకాస్థావరంలో మోహరించి ఉన్న పి మా న విధ్వంసక శతఘ్నులు కురిపిస్తున్న అగ్నిగోళాలను నైతం లక్ష్యపెట్టకుండా మన నౌకాదళ విమానాలు నేడు కూడా ఈ నౌకాస్థావరంపై అక్కడక్కడ సైనిక బలాలపై పెక్కు దాడులు చేసినవి.

సమీపంలోనే పిరంగులు కలిపి ఉన్నట్టుగా స్థావరంపై చిట్టగాంగ్ విమానాశ్రయం రన్‌వేపై కూడా మన విమానాలు నేడు బాంబుల వర్షం కురిపించినది.

కాక్స్ బజారు యుద్ధ విమానాశ్రయ రన్‌వేపై కూడా మన విమానాలు బాంబుల వర్షం కురిపించాయి.

భారత యుద్ధ విమానాలు ఇంత వరకు పాకిస్తాన్‌లోని రక్షణ స్థావరాలపై పదిఅడుగుల 40 వేల పౌండ్ల బాంబులు వేసాయి.

అమృతసర్, పఠాన్‌కోట్ విమానాశ్రయాలపై శత్రు విమానాల బాంబుల వేశాయి.

దుష్ట్రపైకి ఫిరంగిదాడులు

గుంటూరుకు చెందిన కవి విద్యార్థి కుమార్ పాత్రలో నేడు ఆర్థరాత్రి రెండు శత్రువిమానాలు ఎగిరాయనీ ఇవి విమానాశ్రయానికి ఎడంగులోమీటర్ల దూరంలో ప్రేలుడు శబ్దం వినపడినదనీ అధికారి వారాలు తెలిపారు.

అయితే వివరాలు తెలియరాలేదు.

నిన్న పాకిస్తాన్‌లోని సింధ్ ప్రాంతంలో ప్రధాన కంటోన్మెంటు పోరుకు అవతి భాగంలో శత్రుసేనలకు, మనసైన్యాలకు మధ్య భీకర పోరాటం సాగుతున్నట్లు నేడు సాయంత్రం అందిన సమాచారం వల్ల తెలిసింది.

భారత సైనికులు మూడువైపుల నుండి పోరును ముట్టడించారు. ఈ కంటోన్మెంటు ప్రాంతంలో జరుగుతున్న పోరాటంలో పాకిస్తాన్ కకావికలవుతున్నట్టు తెలుస్తున్నది.

పోరులో పోరాడుతున్న మన మూడు దళాలకు మద్దతుగా నాలుగవదళం బయలుదేరింది. బార్డర్ విభాగంలో ముఖ్యమైన పట్టణం ఉమర్‌కోటను అది సమీపించింది.

ఛాచ్‌రో గ్రామం సహా ఐదు గ్రామాలను ఈ దళం కైవసం చేసుకొని పురోగమిస్తున్నది.

శత్రువిమానం కూల్చివేత

ఈ విభాగంలో ముప్పూటా పోరు సాగుతున్నది. శత్రువిమానాన్ని మన సైనికులు కూల్చివేశారు.

బార్మర్ విభాగంలో 15 సైనిక సరఫరాల వాహనాలను, 20 వాహనాలను మన వైమానికదళం ధ్వంసం చేసింది.

సరిహద్దు కాపలా 12కిలో మీటర్ల దూరంలో గల సలామారి చౌకీని మన సేనలు వశపరుచుకున్నాయి.

ఈ విభాగంలో రాసెల్ తన్వీతమనకు స్వాధీన మైనదీ చౌకీయే.

జైసల్మార్ విభాగంలో పరిస్థితిలో మార్పు లేదు అయితే పాకిస్తాన్ వైపున శత్రువిమానాలు బాంబులు వేయగా ఇద్దరు మృతి చెందారు. ఆరుగురు గాయపడ్డారు.

గంగానగర్ విభాగంలో కూడా పరిస్థితిలో మార్పు లేదు పాకిస్తాన్ దుర్గాగంలో గల సర్గీశాఖపై ఉన్న వత్తిని మన సైనికులు పేర్చివేసి శత్రు సైన్యాల పురోగమనాన్ని నిరోధించారు.

ఉభయ పక్షాల నష్టాలు

న్యూఢిల్లీ డిసెంబర్ 6

నేటి రాత్రివరకు అందిన సమాచారం ప్రకారం పోరాటంలో పాకిస్తాన్ భారత దేశాలకు సంభవించిన నష్టాల వివరాలు:

	పాకిస్తాన్	ఇండియా
విమానాలు	59	22
టాంకులు	188	15 (మరోవిభాగం వివరాలు అందలేదు)
నౌకలు	8	—
జలాంతర్గాములు	1	—

అమెరికా కార్యాలయంవద్ద ఎమ్.పి.ల ప్రదర్శన

న్యూఢిల్లీ, డిసెంబర్ 7 (పి టి ఐ)

భారతదేశాన్ని దురాక్రమణదారుగా చిత్రించడానికి అమెరికా భద్రతామండలిలో నిరంతరంప్రయత్నించుచుండటాన్ని ఖండించడానికి వివిధపార్టీలపార్లమెంటు సభ్యులు నేడు ఇక్కడి అమెరికా దౌత్య కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు.

అమెరికా దౌత్యకార్యాలయం ప్రధాన కార్యదర్శి హెరల్డ్ ఎస్. యార్క్‌కు ఎం పి ప్రధాన సుభద్రాజోషి అందజేసిన ఆక్షేపణ పత్రంలో అమెరికా ప్రభుత్వం భారత వ్యతిరేక కార్యకలాపాలను నిలిపివేసి ఐయట మానుకోవాలని బంగ్లాదేశ్‌లోని పశ్చిమ పాకిస్తాన్ సైనికబలాలను వెంటనే ఉపసంహరించుకొనవలసినదిగా ఇస్లామాబాద్‌పై ఒత్తిడి తేవాలని తెలియజేశారు.

అమెరికా మొదటినుండి పాకిస్తాన్ సైనిక నాయకత్వాన్ని భారతదేశంతో యుద్ధానికి దిగేలా పోత పెంచుతున్నదనీ ఆయుధసహాయాన్ని ఇచ్చినదనీ ఈ పత్రంలో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ జరిపిన మారణహోమాన్ని అమెరికా ప్రభుత్వం మూసి దాచుకొన్నదనియాహ్యాఖాన్‌తో కుట్ర పన్నినదనీ కూడా ఈ పత్రంలో ఆరోపించారు.

పదిహేను నిమిషాలసేపు జరిపిన పదర్శనలలో పార్లమెంటు సభ్యులు అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని, అమెరికా సామ్రాజ్యవాదులు ఆసియా నుండి వైదొలగాలని, బంగ్లాదేశ్ జిందాబాద్ అని నినాదాలు చేశారు.

ప్రభుత్వం ఏర్పాటుకై అమీన్‌కు, భుట్టోకు యాహ్యా ఆహ్వానం

న్యూఢిల్లీ డిసెంబర్ 7 (యు ఎన్ ఐ)

సంవత్సర క్రితం పాకిస్తాన్‌లో జరిగిన జనరల్ ఎన్నికలలో పదాలయిన పార్టీలతో ఇప్పుడు మిశ్రమప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమన్నట్టు పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ నేడు ప్రకటించారు.

పూర్వ తూర్పుబెంగాల్ నుండిఅసెంబ్లీకి ఎన్నికైన నూరుల్‌అమీన్ ప్రధానిగా పీపుల్స్‌పార్టీ అధ్యక్షుడు భుట్టో ఉప ప్రధానిగా ఉంటారు.

పాకిస్తాన్‌అధ్యక్షునిభవనంనుండితీసి పకటన వెలువడింది. అయితే మిశ్రమ ప్రభుత్వము ఎప్పుడు ఏర్పాటు చేసేది ఈ ప్రకటనలో పేర్కొనలేదు.

పూర్తి అధికారాలు ఇచ్చే పక్షంలో నూరుల్‌అమీన్ నాయకత్వాన గల మంత్రివర్గంలో ఉపప్రధానిగా ఉండడానికి కాద్దరోజుల క్రితం భుట్టో అంగీకారం తెలిపారు.

పోరాటంలో నష్టపోనున్న అవజయాల ఫలితంగా పీపుల్స్ పార్టీలో సివిల్ ప్రభుత్వాన్ని ఏర్పాటు తయారనీ యాహ్యా యోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

పూర్వ తూర్పు బెంగాల్‌పై సైనికాధికారాన్ని కొనసాగించడానికి వేసిన పథకం ప్రకారం అమీన్‌కు ప్రధాని పదవిని కట్టబెడ్తున్నారు.

ఆహార ధాన్యాల ధరలు పెంచితే కఠిన చర్యలు

న్యూఢిల్లీ డిసెంబర్ 7 (పి టి ఐ)

దేశంలో ఆహారధాన్యాల సరఫరా పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ ఎవి షిండే నేడు చెప్పారు.

క్షుణ్ణంగా ఆహారధాన్యాల పరిస్థితులు సమీక్షించడానికి రాష్ట్రాలు పెంచడానికి ప్రయత్నిస్తే రక్షణనిబంధనల క్రింద ప్రభుత్వం గట్టిచర్యలు గైకొనగలదని మంత్రి గట్టిహెచ్చరిక చేసారు.

ఆహార ధాన్యాల సరఫరా పరిస్థితి సంతృప్తికరంగా ఉండటంవల్ల దేశంలో ఆహార నిల్వలు పెంచడానికి పిలిచినదని అయన పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలలో కొన్ని చోటుకూడాలు తెలియడంతో ధరల అదుపులోనికి వచ్చాయని మంత్రి అన్నారు.

శరణార్థులకు బ్రిటన్ నుండి మరో 9 కోట్ల సహాయం

న్యూఢిల్లీ డిసెంబర్ 7 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ శరణార్థుల సహాయానికి బ్రిటన్ మరో 60 లక్షల పౌండ్ల (రు 9 4 కోట్లు) విరాళాన్ని ఇచ్చినది.

ఈ మొత్తాన్ని దక్కు రూపంలో నిన్న ఐక్యరాజ్యసమితి శరణార్థి వ్యవహారాల కమిషనర్ పదాన థామస్ జెమినన్ మన సైనరాలాన శాల కార్యదర్శికి అందజేశారు.

కిరసనాయిలు కొరత లేదని సివిల్ సరఫరా శాఖమంత్రి ప్రకటన

హైదరాబాద్ డిసెంబర్ 7 (ఎ ఎన్ ఎన్)

ఆంధ్రనగరాలలో కిరసనాయిలు కొరత లేనేలేదని ప్రస్తుతం 4-5 లక్షల లీటర్ నిలువ ఉన్నదని పౌరసరఫరాలశాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ప్రకటించారు.

రోజుకు ఆంధ్రనగరాలకు 20 000 లీటర్ల కిరసనాయిలు అవసరం ఉంటుందని అయన అన్నారు.

రామానందతీర్థకు స్వల్పంగా గుండెపోటు

హైదరాబాద్ డిసెంబర్ 7 (పి టి.ఐ)

నిన్న వగలు స్వామి రామానందతీర్థకు మళ్ళీ స్వల్పంగా గుండెపోటు వచ్చినది.

ఉస్మానియా ఆసుపత్రిలో స్వామిజీ చికిత్స పొందుతున్నారు.

సమితి విమానంపై కాల్పులు జరగలేదని కెనడా స్పష్టీకరణ

అట్టావా: డిసెంబర్ 7 (రాయిటర్)

ఢాకా విమానాశ్రయానికి ఐక్యరాజ్యసమితి పనిపెట్టిన కెనడా విమానం నేడు తూర్పు పాకిస్తాన్ మీదగా ప్రయాణం చేస్తున్నప్పుడు దానిపై కాల్పులు జరపలేదని దానికి నష్టం వాటిల్లలేదని కెనడా ప్రభుత్వం నేడు ప్రకటించినది.

దాడిలోనున్న సివిల్ విమానంకాల్పులు పిలిచి-150 వయ జీకుల విమానం కాల్పులకు గురైనట్లు న్యూయార్కులోని సమితి ప్రధాన కార్యాలయంలో ప్రధానమైన కార్యదర్శి రక్షణశాఖ ప్రతినిధి ఇండియా చెప్పారు.

యుద్ధ విరమణకై ఆర్జెంటినా తీర్మానం

జనరలు అసెంబ్లీలో చర్చ ప్రారంభం

ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 7 (యు పి ఐ,)

భారతపాకిస్తాన్ యుద్ధం విషయమై చర్చించడానికి నేడు ఐక్యరాజ్య సమితి అత్యవసర సమావేశం ప్రారంభమైనది.

తక్షణం యుద్ధవిరమణచేసి ఉభయ దేశాలూ తమతమ సైన్యాలను ఉపసంహరించుకోవాలని కోరే తీర్మానాన్ని అర్జంటినా ప్రతిపాదించినది.

భద్రతామండలిలో రెండుసార్లు రష్యా వీటో ప్రయోగించినదువల్ల నిన్న రాత్రి ఈ సమస్యను సమితి జనరల్ అసెంబ్లీకి నివేదించారు.

తక్షణం యుద్ధ విరమణ సైన్యాల ఉపసంహరణ తూర్పు బెంగాల్ నుండి భారత దేశానికి వచ్చిన దాదాపు కోటి మంది శరణార్థులు తమస్వస్థలాలకుస్వచ్ఛందంగా తిరిగివెళ్ళడానికి అనుకూలమైన పరిస్థితులను వేగంగా కల్పించడం, భారత పాకిస్తాన్ సరిహద్దులకు సమితి పరిశీలకులను పంపడం అనేవి బెల్జియం ప్రతిపాదించిన తీర్మానంలోని ప్రధానాంశాలు.

ఉసీసియా అయతారి ప్రతిపాదిస్తూ యుద్ధ విరమణపై ఒక నిర్ణయం జరిగేదాకా సమావేశం కొనసాగించాలని సమితి జనరల్ అసెంబ్లీని కోరాడు జనరల్ అసెంబ్లీలో 131 దేశాలకు సభ్యత్వం ఉన్నది.

ఈ సమస్యను ఎండంతలోపేర్చవచ్చునో రాబోతేల్ దాన్ని మొదటసమితిదీనిసారాంశాన ఘనికి నివేదించాలని భారతదేశం కోరనది ఉష్యా ఈ కోర్కెను సమర్థిస్తున్నది.

తీర్మానాన్ని తక్షణం వాపసుతీసుకోవాలని "శాంతికోసం సమైక్యత" తీర్మానం అదేనున్నదని అయితే భారత దక్షిణ అభిప్రాయాన్ని ఓటుకు పెడతానని అధ్యక్షులు శ్రీ అదమ్ మాలిక్ ప్రకటించారు. దానిపై మనదేశం ఈ ప్రతిపాదనను విరమించుకున్నది.

త్వరగా ముగించడానికి భారత-పాకిస్తాన్ ప్రతినిధులుమీనహా మిగతాదేశాలవారి వక్తృతలను 10నిమిషాలకు పరిమితం చేయాలని ఆఫ్ఘనిస్తాన్ ప్రతినిధి అబ్దుర్ రహమాన్ పాజాక్ సూచించారు దీనికి పోలెండు ప్రతినిధి అభ్యంతరం తెప్పారు అయితే అధ్యక్షుడు మాలిక్ అఫ్ఘాన్ ప్రతినిధి సూచనను అంగీకరించారు.

అమెరికా ప్రతినిధి జార్జి బుష్ కూడా భారత దేశంపై ఆరోపణలుచేస్తూ అఫ్ఘాన్ ప్రతినిధి సూచనను సమర్థించారు.

"యుద్ధానికి ప్రధాన బాధ్యత ఇండియాదే సెక్రెటరీ జనరల్ మధ్యవర్తిత్వాన్ని నిరాకరించి, రాజకీయ పరిష్కారసాధనకుసంప్రదింపుల ప్రతిపాదనను తిరస్కరించినది ఇండియాయే"నని బుష్ ఆరోపించారు.

అమెరికా ప్రతినిధి ప్రసంగం తర్వాత అసెంబ్లీని వాయిదా వేశారు.

భద్రతా మండలి నిర్ణయం

భారత ఉపఖండంలోని పరిస్థితిపట్ల తీసుకోవలసిన వైఖరిగురించి మూడు రోజుల పాటు సుదీర్ఘంగా చర్చను జరిపిన ఫలితం పోవడంలో "శాంతికోసం సమష్టి" తీర్మాన పద్ధతి ప్రకారం ఈ సమస్యను పరిశీలించవలసినదిగా జనరల్ అసెంబ్లీని గతరాత్రి భద్రతామండలి కోరినది.

"శాంతికోసం సమష్టి" తీర్మాన పద్ధతిని ఉపయోగించాలని సోమాలియా ప్రతిపాదించగా మొత్తం 16 దేశాలలోనూ పదకొండు దేశాలు బలపరచాయి.

నేడు జనరల్ అసెంబ్లీ తీవ్రవాగ్వాదాలతో దర్బారదర్శకం బెదీనివల్లపెద్దఫలితం ఉండదనీ పరిశీలకులు భావిస్తున్నారు.

అమెరికా బైనాలు పూర్తిగా తమ వలకుటడిని ఉపయోగిస్తూన్నాయి కాబట్టి జనరల్ అసెంబ్లీలో కేవలం యుద్ధవిరమణ తీర్మానాన్ని ఆమోదింపచేయవచ్చు. "ఆ విధమైన తీర్మానాని ఆమోదించి చిత్తశుద్ధితో పాకిస్తానీకు అనుకూలంగా ఉండకపోవడమే ఇక రాజకీయంగా ఇదియకు అంగీకారయోగ్యం కూడా కాదు

జనరల్ అసెంబ్లీ ఆమోదించే తీర్మానాలు కేవలం సిఫార్సుగానే ఉంటాయి: ఈ విజ్ఞప్తిని ఇండియా నిరాకరించవచ్చు కూడా భాయమే

దానితో, ప్రపంచ సంస్థను భారతప్రభుత్వము దిక్కరిస్తున్నట్టుగా వచ్చిన రాజ్యాలూ, అమెరికన్ వదార పాదనాలు దిత్రించవచ్చు. అయితే దానివల్ల ఇక్కడ ఎవరూ భయపడేవారు లేరు

కొరియా యుద్ధకాలంలో అనుసరించిన

ఉథాంట్ విజ్ఞప్తి

యుద్ధంలో పౌరులకు నష్టం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడు విజ్ఞప్తి చేసారు.

భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి దాటిన తరువాత ప్రారంభమైన జనరల్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ ఉథాంట్ ఈ విజ్ఞప్తి చేసారు

వచ్చేవారం ఇప్పుడు అనుసరించనున్నారు "శాంతి కోసం సమష్టి" తీర్మానమనే ఈ

(మిగతా 2వ పేజీలో)

శరణార్థులకు పంపే సరఫరాల మళ్ళింపు

సద్రుద్దీన్ ఆగాఖాన్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 7

భారత దేశంలోని బంగ్లాదేశ్ శరణార్థులకోసం పంపే సరుకుల నౌకలన్నిటిని ఆపివేయవలసి వచ్చినట్టు ఐక్యరాజ్యసమితి శరణార్థిల హైకమిషనర్ ప్రిన్స్ సద్రుద్దీన్ ఆగాఖాన్ ప్రకటించారు.

ఆ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్నపరిస్థితి దృష్ట్యా సెక్రెటరీ జనరల్ ఉథాంట్‌తో సంప్రదించి ఈ నిర్ణయానికి వచ్చినట్లు ఆయన ప్రకటించారు ఈ నౌకలనుమరో చోటికి తరలించి పరిస్థితులు అనుకూలపడినప్పుడు తిరిగి పంపిస్తామని ఆయన అన్నారు

బంగ్లాదేశ్‌కు భూటాన్ గుర్తింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 7 (పి టి ఐ)

గణ ప్రజాతంత్ర బంగ్లాదేశ్‌ను నేడు భూటాన్ గుర్తించింది.

బంగ్లాదేశ్‌ను తమదేశం గుర్తించినట్లు భూటాన్‌రాజు బంగ్లాదేశ్ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సయ్యద్ నజ్రుల్ ఇస్లామ్‌కు తెలియ జేసారు

ఉభయదేశాల దౌత్య సిబ్బంది బదలీకి స్విట్జర్లాండ్ తోడ్పాటు

న్యూఢిల్లీ డిసెంబర్ 7 (యు ఎన్ ఐ)

ఇస్లామాబాద్‌లోని భారత దౌత్యసిబ్బందిని ఢిల్లీలోని పాకిస్తానీ సిబ్బందిని ఎవరి దేశాలకు వారిని పంపించడానికి స్విస్ ప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకొంటుందని అనుకొంటున్నారు.

స్విట్జర్‌లాండ్ పాకిస్తాన్‌లోని భారత దేశం దౌత్యసిబ్బంది వ్యవహారాలకు భారతదేశంలో పాకిస్తాన్ దౌత్యసిబ్బంది వ్యవహారాల రక్షణకు అంగీకరించినదని స్విట్జర్‌లాండ్ విదేశాంగ శాఖ నేడు తెల్పింది. ప్రకటించినది. భారత పాకిస్తాన్ మధ్య దౌత్య సంబంధాలు తెగతెంపులు కావడంతో అవి స్విట్జర్‌లాండ్‌ను తనపని యాన్ని కోరాయి

కార్మికులపై పోలీసు కాల్పులు: ఆరుగురిమృతి

షిల్లాంగ్, డిసెంబర్ 7 (పి టి ఐ)

ఎగువ అస్సామ్‌లోని శివసాగర్ జిల్లాలోగల లక్ష్మీజాన్ తేయాకు ఎస్టేటు కార్మికులమధ్య తగాదా వలితంగా నిన్న పోలీసు కాల్పులు జరుపగా ఆరు గురు మృతిచెందినట్టు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు

రాష్ట్ర, జిల్లాస్థాయిలలో పౌరరక్షణ సమితుల ఏర్పాటుకు నిర్ణయం

ముఖ్యమంత్రి పి.వి. నరసింహారావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ డిసెంబర్ 7

రాష్ట్ర జిల్లా స్థాయిలలో పౌరరక్షణ సమితులను నూటొండించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు విశాఖపట్నం, విజయవాడ ఇంటనగరాలకుకూడా ఇలాంటి సమితులుంటాయి.

నేడు జూబిలీహాల్‌లోజరిగిన పురప్రముఖుల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ పీవీ నరసింహారావు ఈ విషయాన్ని ప్రకటించారు

వివిధ రాజకీయపార్టీల నాయకులు, కార్మిక నాయకులు, యువజన ప్రతినిధులు సమావేశానికి హాజరై యుద్ధసన్నాహాలలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు అండగాఉంటామని ప్రతిజ్ఞ చేశారు

దళలను అదుపులో పెట్టడం పెద్ద సమస్య అయిపోయినదని, ఒకటి రెండు రోజులలో వ్యాపార ప్రముఖుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారు

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గొట్టిపాటి లక్ష్మణ్, మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ వి వి కృష్ణారావు పార్లమెంటు సభ్యుడు శ్రీ జి వెంకటస్వామి శ్రీ బదరుద్దీన్ ఖాజీ శ్రీ టి అంజయ్య శ్రీ ఆర్ డి కటారి డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి శ్రీ రాజమహేంద్రరెడ్డి శ్రీ మతి రోడ్డపట్టి మిదిలగుబారు ప్రసంగిస్తూ ప్రభుత్వానికి తమ సహకారం సమర్పిస్తామని హామీ చేశారు.

రాష్ట్ర మంత్రులందరూ ఒక నెలజీతాన్ని జాతీయ రక్షణనిధికి విరాళంగా సమర్పిస్తారని ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు ప్రకటించారు

గాయపడిన జవాన్లకు అనుమతి సౌకర్యాల నిమిత్తమై 5000రూపాయలు విరాళం ఇస్తున్నట్లు శ్రీ వన్నాలాల్ పిఠి ప్రకటించారు

యుద్ధం కారణంగా ఇక్కడ త్వరలోనే కొంత మంది జవాన్లు గాయపడే అవకాశం ఉన్నదని వారిని సేవిలు. మిలటరీ ఆసుపత్రులలో చేర్చవలసి రాగలదని బ్రిగేడియర్ బాలచందన్ అన్నారు. విరివిగా రక్తదానం కోసం ఆయన విజ్ఞప్తి చేశారు.

అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల ఎంపిక వాయిదా

హైదరాబాద్ డిసెంబర్ 7 (యు ఎన్ ఐ)

దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా రానున్న విధానసభ ఎన్నికలకు అభ్యర్థులను ఎంపికచేసే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ అధికార కాంగ్రెస్ నిరవధికంగా వాయిదా వేసింది

యుద్ధకాలానికి మధ్యతరగతి జిల్లా కాంగ్రెస్ కమిటీలు ర్యాలీలను బహిరంగ సభలను ఏర్పాటు చేయాలని ప్రధాన కార్యదర్శి కాసన సత్యులు ఎన్. జైపాల్‌రెడ్డి కోరారు

పంచాంగం

బుధవారం, డిసెంబర్ 8

శ్రీ విశ్వావసు నామ సంవత్సర మార్గశిర కృష్ణ షష్ఠి ఉదయం గం. 6-56 నిముల వరకు తదుపరి సప్తమి మఘార్తి గం. 1-28 నిముల వరకు తర్వాత పుబ్బ వర్జ్యం మధ్యాహ్నం గం. 12 81 నిముల నుండి గం. 2-16 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకు. ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ. స్త్రీకుట్టివనకూ, క్షౌరంగనంబంధ విషయములకూ, గృహప్రవేశ మందు మార్పులకూ, బంధు మిత్రుల నుండి సహాయాపేక్షకూ, శుభముకాదు

మధ్యాహ్నోపాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ. సంగీత నాట్య, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ. ప్రయాణములకూ, ఉద్యోగప్రయత్నములకూ. స్త్రీకుట్టివనకూ, బహిరంగసభలకూ శుభముకాదు

వ్యాపారంగంలో:- వెండి, బంగారములు. స్టాకులు, పేర్ల ధర హెచ్చును నెలకు. నూనెగింజలు, పత్తి జనవరి, యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

బుధవారం, 8 డిసెంబర్ 1971

తూర్పురంగంలో త్వరపడాలి

శత్రు మిలిటరీ ప్రభుత్వాన్ని ఆదుకునే బంధు, మిత్రులున్నారని యాహ్యాఖాన్ మనదేశం మీద దాడి ప్రారంభిస్తూ దర్పంగా ప్రకటించాడు.

లేకేమి?- చాలామంది ఉన్నారు:- యాహ్యానియంత వాయుసేన వరమదయనీయంగా ఓడిపోతూంటే, అరగాడి యుద్ధ విమానాలు పిచికలవలె రాలిపోతూంటే, సౌదీ అరేబియా రాజ్యాధినేత [అక్కడ ఫ్యూడల్ యుగాలనాటి రాజరికమే యింకా పరిపాలిస్తున్నది] భరించలేక, నరరూప రాక్షసుడైన యాహ్యా అనుభవిస్తున్న బాధను చూడలేక, రెండు స్కాడ్రన్ల "వైటర్" విమానాలను తక్షణం పాకిస్తాన్‌కు పంపించాడు;- అనగా సుమారు 24 విమానాలు;- బహుశా వారసగా మరికొన్ని దానం చేస్తాడు.

టర్కీ, ఇరాన్, రాజ్యాధినేతలు కూడా రహస్యంగా ఆయుధాలూ, విమానాలూ పంపిస్తున్నా ఆశ్చర్యం లేదు;- "పాకిస్తాన్-ఇండియా దేశాల మధ్య సాయుధ సంఘర్షణవస్తే, విధిగా పాకిస్తాన్ పక్షాన నిలబడి సహాయం చేస్తాము"-అని ఇరాన్‌రాజు ఆ మధ్య తటకా బజాయించి ప్రకటించాడు.

యాహ్యానియంతకంటె, అతడి తక్కిన స్నేహితులకంటె నిప్పు తొక్కిన కోతివలె గడగడలాడుతున్నది అమెరికా ప్రభుత్వం.- గడచిన శుక్రవారం సాయంత్రం ఒక్కుమ్మడిగా విమానదాడులు ప్రారంభించాడు నియంత యాహ్యా:- అతడి రాక్షస చర్య అమెరికా ప్రెసిడెంటుకు ఎంతో నచ్చింది;- మనం వెంటనే ప్రతిచర్య తీసుకునే నరికి మండిపడుతున్నాడు:- "భారతదేశం దురాక్రమణకు తలపడింది;- వేంటనే యుద్ధ విరమణ జరగాలి." అంటున్నాడు.

భద్రతామండలి సమావేశాన్ని నిముషాలమీద ఏర్పాటు చేసింది అమెరికా;- దూర తీర్మానాలను వరసగా ప్రవేశపెట్టించింది;- "భారత-ఉపఖండంలో ఘోరం జరిగిపోతున్నది:- భద్రతా మండలి తక్షణం రంగంలో ప్రవేశించాలి:- ఒక్కగంట ఆలస్యం చేసినా, వేలాదిమంది మరణిస్తారు:- యీ తరుణంలో భద్రతా మండలి కదలకపోతే మన అంతరాత్మలకు నివ్వృతి ఉండదు."- అంటూ అమెరికన్ ప్రతినిధి ఎనలేని జీవకారుణ్యాన్ని గట్టిగా ప్రకటించాడు:- అతడి ప్రసంగమూ, వెర్రిగెంతులూ, రెండూ పరమ అసహ్యంగా, అసభ్యంగా, ఉన్నాయి.

తొమ్మిది మాసాల నుండి బాంగ్లాదేశ్‌లో యాహ్యా సైనికులు మదమెక్కిన రాక్షసులవలె మారణ హోమాన్ని కొనసాగిస్తూంటే, యీక్షణాత్రమూ చలించని అమెరికన్ ప్రభుత్వానికి హఠాత్‌గా యింత కోమల హృదయం ఎలా వచ్చింది? రెండు మూడురోజుల యుద్ధానికే పిచ్చెక్కి, కారుకూతలుకూస్తూ మనల్ని మాత్రమే ఎందుకు నిందిస్తున్నది?-

మానవత్వమూకాదు చట్టబండలూ కాదు:- అమెరికన్ పాలకులు మానవతా వాదులంటే ఎవరైనా నవ్విపోతారు;- వియత్నామ్‌లో అమెరికన్‌సైనికుల కిరాతక కృత్యాలు నిఖిలప్రపంచానికీ తెలుసును;- ఇప్పటికీ వియత్నామ్‌లో అమెరికన్ సైనికులు మహా రాక్షసులవలె ప్రవర్తిస్తున్నారు:- రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఆరు సంవత్సరాలపాటు మొత్తం అన్ని దేశాలూ వినియోగించిన బాంబులకంటె, అవి కలిగించిన విధ్వంసకాండకంటె, 1965 నుండి వియత్నామ్‌లో అమెరికన్లు కురిపించిన బాంబుల సంఖ్య, వాటివల్ల కలిగిన హానీ,- ఎక్కువ

అలాంటి అమెరికన్ ప్రభుత్వం యిపుడు భారత ఉపఖండంలో ప్రాణరక్షణ గురించి మాటాడుతున్నది:- తక్షణం యుద్ధవిరమణ జరగాలని జుత్తు పీక్కొంటున్నది.

ఎందుకు?- బాంగ్లాదేశ్‌లో మన సేనలు అద్భుత విజయాలు సాధిస్తూ పురోగమిస్తున్నాయి.

ఇంకొక్క వారంరోజులు గడిస్తే బాంగ్లాదేశ్ పూర్తిగా మన స్వాధీనమవుతుంది:- అక్కడ యింకా మిణుకు మిణుకు మంటున్న యాహ్యా అధికారాలను పూర్తిగా తుడిచివేస్తాము:- స్వతంత్ర బాంగ్లాదేశ్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది:- ఆతరవాత యాహ్యాఖాన్, ప్రెసిడెంట్ నిక్సన్, కలిసి ఎంత నెత్తిమొత్తుకున్నా లాభంలేదు.

బాంగ్లాదేశాన్ని ఎలాగైనానరే యాహ్యాఖాన్‌కు తిరిగి అప్పగించాలని అమెరికన్ నియంతలు కుట్రపన్నుతున్నారు:- భద్రతా మండలిని మనమీద ప్రయోగించాలని శతవిధాల ప్రయత్నించారు;- అక్కడ విఫలమైతే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో పిర్యాదు చేస్తున్నారు:- యీలోగా మనల్ని యితర విధాల హింసించడానికి నిశ్చయించారు:- ఆర్థిక సహాయాన్ని ఉన్నపాటున "బంద్"చేశారు.- సమయం మించిపోతున్నదని తంగారు:- బాంగ్లాదేశ్ పూర్తిగా మన స్వాధీనంకాకముందే యుద్ధం ఆగిపోవాలి:- దగా, మోసం, బెదిరింపు. అసత్య ప్రచారం. అన్నింటినీ సిగ్గు విడియాలు లేకుండా అమెరికన్ పాలకులు అవలంబిస్తున్నారు.

దుష్టుల పన్నాగాలన్నీ భగ్నమవాలంటే—

— బాంగ్లాదేశ్ సంపూర్ణాక్రమణ వీలైనంత శీఘ్రంగా అంటే మూడు నాలుగురోజుల్లో సాధించాలి:- తప్పదు:- రక్షణ దళాల బలాన్నంతా యీ తరుణంలో తూర్పు రంగంలో కేంద్రీకరించి, బాంగ్లాదేశ్‌లో శత్రు శేషాన్ని తుడిచిపెట్టాలి:- కనీసం మూడు నాలుగు రోజులలోగా ఢాకానగరమంతటా గణప్రజాతంత్ర బాంగ్లాదేశ్ జెండాలు ఎగరాలి:- తూర్పురంగంలో ఒక్కుమ్మడిగా మన దళాల పరాక్రమం విజృంభించాలి.

బాంగ్లాదేశ్‌లో మూడుదిశల నుండి ప్రవేశించి విజయవంతంగా ముందుకు చొచ్చుకుపోతున్న మన రక్షణ దళాలు చాలా కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నాయి:- పాక్ విమాన దళాన్ని అక్కడ పూర్తిగా తుడిచివేశాయి.

మన దళాలు శరవేగంతో ముందుకు సాగుతున్నారు:- నిన్న సాయంత్రానికి అందిన తాజావార్తల ప్రకారం, బాంగ్లాదేశ్‌లో మన సైనికులు (1) జెస్సోర్ వైమానిక మైదానంలో ప్రవేశించాయి:- పాక్ ముష్కరులు అక్కడ నిర్మించిన దుర్గమ స్కంధావారాలను తుత్తునియలు చేశారు;- జెస్సోర్ కాంటన్మెంటులోనూ నగరంలోనూభీషణ పోరాటం జరుగుతున్నది;- యీ నంచిక వెలువడే సమయానికి జెస్సోర్ పరిధి పూర్తిగా మన స్వాధీనం కావచ్చును;- (2) ఉత్తరాన దినాజ్‌పూర్ ఏక్షణంలోనైనా పడిపోతుంది;- అది కూడా చాలా కీలక ప్రాంతం;- (3) లాల్‌మనీర్‌హాట్ వైమానిక మైదానాన్ని వశపర్చుకున్నారు;- (4) మైమన్‌సింగ్ సెక్టర్‌లోని జమాల్‌పూర్ పట్టణాన్ని శత్రుశేషం లేకుండా తుడిచిపేస్తున్నారు;- (5) బ్రాహ్మణ బారియానూ, మైమన్‌సింగ్‌నూ సమీపిస్తున్నారు;- (6) కొమిల్లా కాంటన్మెంటును నలువైపులనుండీ చుట్టుముట్టి దిగ్బంధం చేశారు.

జాబితా చాలా ఉంది;- కష్టసాధ్యమనుకున్న పాక్ మిలిటరీ స్థావరాలన్నీ పేకమేడలవలె చతికిలపడుతున్నాయికనుక అంచనాలకంటె ముందుగానే మన పటాలాలు ఢాకా చేరుకోవచ్చును;- ఐనా ధృతి హెచ్చించాలి. నిజానికి పశ్చిమరంగంలో త్వరిత పురోగమనం అంత ముఖ్యంకాదు.

ఎందువల్ల?- బాంగ్లాదేశాన్ని పూర్తిగా వశపర్చుకుంటేపశ్చిమ పాకిస్తాన్‌లో సంక్షోభం దానంతటదే ఉత్పన్నమై, యాహ్యాఖాన్ సింహాసనం బీర్లా పడుతుంది;- హాహాకారాలు చెలరేగుతాయి:- మనం అంతగా శ్రమపడనక్కరలేకుండానే పాక్ బలం విచ్ఛిన్నమవుతుంది.

అందుకే వాషింగ్టన్ నియంతలు హడిలిపోతున్నారు;- బాంగ్లాదేశ్ పూర్తిగా మన స్వాధీనం కాకముందే, మధ్యలో అటకాయించి, సమస్యను తిరగతోడించడానికి ప్రయత్నిస్తున్నారు;- ఐక్యరాజ్యసమితి జెనరల్ అసెంబ్లీలో మనపై అభియోగం రాబోతున్నది;- చైనా, అమెరికా ప్రభుత్వాలు గొడవ చేస్తాయి.

చరిత్రను వెనక్కు మళ్ళించడం అమెరికా తరంకాదు;- స్వతంత్ర బాంగ్లాదేశ్ అవతరించింది;- వాషింగ్టన్ నియంతలు ఎంత మొత్తుకున్నా లాభం లేదు;- యాహ్యా ప్రభుత్వం సైతం కూలిపోతే, అక్కడికి అమెరికన్ మూర్ఖుల వైదేశిక విధాన పరాజయం పూర్తవుతుంది:- ఎందుకెనా మంచిది. బాంగ్లాదేశ్ విమోచనాన్ని త్వరితంగా పూర్తిచేస్తే నిక్సన్ ప్రభుత్వం చిందులాటనూ, వేలాపననూ, హాయిగా చూసి, ఆలకించి తదనంతర కార్యక్రమాన్ని మన ప్రభుత్వం ఇతోధిక ఉత్సాహంతో చేపట్టవచ్చును.

మండల నిర్ణయం

(1వ పేజీ తరువాయి)

వర్తతి న్యాయసమ్మతం కాదని లోగడే నబాలుదేసారు జనరల్ అసెంబ్లీ సమష్టి దృతాచరణలు తీసుకోవర్చనే కాదనను ఇటీవల మరింత అధికంగా నబాలుదేసారు భారత ప్రభుత్వం అదినుండి నబాలు దేస్తూనే ఉన్నది

సమావేశాలు జరగనవ్వరు జనరల్ అసెంబ్లీని త్వరగా సమావేశపరచడానికే సాధారణంగా ఇటీవలి సంవత్సరాలలో దానిని ఉపయోగిస్తువచ్చారు.

పశ్చిమాసియా సమస్య ఉత్పన్నమైన సందర్భంలో 1967 జూన్‌లో ఆ విధంగా జనరల్ అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసారు అయితే మూడింట రెండు వంతుల మెజారిటీతో ఏ తీర్మానం నెగ్గక పోవడం వల్ల జనరల్ అసెంబ్లీ ఏమీ చేయలేక పోయినది అ పరిస్థితికి ఇజాయిల్ తిరస్కరణ అమెరికా నిలబడడమే కారణం

ఇప్పుడు ఈసమస్యపై అమెరికా వైఖరులు ఒక వైపు భారత్, రష్యాలో మరోవైపు ఇండియాతో ఆలీన రాజ్యాలు కూడా వీలిపోయి వస్థితి వేరు విధంగా ఉంటుంది ఇప్పుడే దీనిని గురించి ఊహించడం కష్టం అంతేకాక ఇక సమితిలో ఆలీన రాజ్యాలు ఒక వర్గంగా కలిసి వ్యవహరించే పద్ధతి కూడా దీనితో అంతం కావచ్చు

జనరల్ అసెంబ్లీ ఒక ప్రచార వేదికగా కూడా ఉపయోగిస్తుంది

బంగ్లాదేశ్‌లో సాగిన హత్యాకాండను పట్టించుకోక పోవడంతో నైతికంగా సమితి పేలవ నశించినది.

సెనెకా రంగంలో ఘోరమైన పరిస్థితిలో చిక్కుకున్న పాకిస్తాన్‌కు యుద్ధవిరమణ వల్ల ప్రయోజనంలేదు. సేనల ఉపసంహరణకుకూడా తీర్మానం నెగ్గితేనే దానికి ప్రయోజనం. అయితే అది చాలాకష్టం.

పశ్చిమ రంగంలో కొంత భూభాగాన్ని తాము ఆక్రమించుకుంటే బంగ్లా దేశ్‌పై బేరాలాడవచ్చని పాకిస్తాన్ ఆశించినప్పటికీ, భారతప్రభుత్వం అది గ్రహించి పశ్చిమరంగంలో కట్టుదిట్టాలుచేసుకున్నది.

భారత నౌకాదళం దిగ్బంధనం తీసుకోవడం, నౌకా రవాణాపై ఆంక్షలు విధించడంవల్ల అమెరికా నౌకాదళం తరలించాలనీ లేదా అణుబాంబులు వర్షాలు ఏవైనా గైకొనాలనే బాధ్యతారహితమైన బాదనలు వినవస్తున్నాయి

అయితే అమెరికా లేక సమితి సమష్టిగా దర్శ గైకొనడమనేది జరగదు

అసలు ఇండియా అనేది ఏదో చిన్న దేశం. అంతేకాక భారత-రష్యా ఒడంబడిక పరిణామాలు అమెరికా, చైనాలకు తెలుసు

ఏ ఇతర దేశాలూ జోక్యం చేసుకోరాదని రష్యా చేసిన హెచ్చరిక ఈ సందర్భంలో గమనార్హం.

బంగ్లాసమస్యపై చైనా వైఖరితప్పు:గ్రీక్కిస్తు నాయకుని విమర్శ

వరంగల్, డిసెంబర్ 7 (పి.టి.ఐ)

కమ్యూనిస్టు మార్క్సిస్టులు రష్యాకు కాని లేక చైనాకూటమికి చెందినవారు కారని ఉండు సోవియట్‌యూనియన్ కాన్సి సమస్యలపై తమపార్టీకి దీనితో అభిప్రాయ భేదాలున్నాయని కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో నక్సలైట్ జనవవున్నయ్య సిన్న ఇక్కడ తెలిపారు

బంగ్లాదేశ్ సమస్యపై చైనా పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తుండటం భారతదేశము బంగ్లాదేశ్‌పట్ల తటస్థవైఖరి అదిఅనుసరిస్తున్న విధానం తప్పని ఆయన అన్నారు

పాకిస్తాన్‌తో ఏర్పడిన ఈ యుద్ధంలో తమపార్టీ భారత ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇవ్వగలదని వున్నయ్య స్పష్టం చేశారు

శాంతియుతంగా సోవియట్ సాధనకు తమపార్టీ వ్యతిరేకిస్తుందని ప్రజలు ప్రజాస్వామిక హక్కులను కోర్కెలను ప్రభుత్వం బలప్రయోగం ద్వారా అణచివేస్తున్నదని తమపార్టీ వ్యతిరేకించుతుందని ఆయన అన్నారు.

కొత్త కార్యవర్గం

కమ్యూనిస్టు మార్క్సిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖకు ఎం హనుమంతరావు ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నిక అయినారు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పదానికి ఎన్ ప్రసాదరావు, ఉ రామం. ఎల్. వి గంగాధరరావు బి ఎస్ రెడ్డి, ఎం. నుబ్బారావు, పి సత్యనారాయణ ఎన్నికయినారు ఇరవైఏడుమంది సభ్యులతో రాష్ట్ర కమిటీని కూడా ఎన్నుకున్నారు

పాక్ కాల్పుల వల్ల పాఠశాల భవనం ధ్వంసం

జమ్ము డిసెంబర్ 7 (పి. టి ఐ)

జమ్ములోని నౌషేరా రంగంలో పాకిస్తాని కాల్పుల వల్ల ఒక పాఠశాల భవనం నిర్వాసితుల కోసం నిరకులు నిల్వ చేసిన ఒక కోఆపరేటివ్ స్టోరు, ఆరు కార్మికుల గుడిసెలు ధ్వంసమయ్యాయి.

ఇక్కడ ప్రాణ నష్టం సంభవించినట్లు తెలియరాలేదు

రాష్ట్రంలోని ప్రభుత్వ అధికారులు నిర్వాసితులైన వారికి వెంటనే కావలసిన ఏర్పాట్లు చేశారు.

బంగ్లాసమస్యపై చైనా వైఖరితప్పు:గ్రీక్కిస్తు నాయకుని విమర్శ

వరంగల్, డిసెంబర్ 7 (పి.టి.ఐ)

కమ్యూనిస్టు మార్క్సిస్టులు రష్యాకు కాని లేక చైనాకూటమికి చెందినవారు కారని ఉండు సోవియట్‌యూనియన్ కాన్సి సమస్యలపై తమపార్టీకి దీనితో అభిప్రాయ భేదాలున్నాయని కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో నక్సలైట్ జనవవున్నయ్య సిన్న ఇక్కడ తెలిపారు

బంగ్లాదేశ్ సమస్యపై చైనా పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తుండటం భారతదేశము బంగ్లాదేశ్‌పట్ల తటస్థవైఖరి అదిఅనుసరిస్తున్న విధానం తప్పని ఆయన అన్నారు

పాకిస్తాన్‌తో ఏర్పడిన ఈ యుద్ధంలో తమపార్టీ భారత ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇవ్వగలదని వున్నయ్య స్పష్టం చేశారు

శాంతియుతంగా సోవియట్ సాధనకు తమపార్టీ వ్యతిరేకిస్తుందని ప్రజలు ప్రజాస్వామిక హక్కులను కోర్కెలను ప్రభుత్వం బలప్రయోగం ద్వారా అణచివేస్తున్నదని తమపార్టీ వ్యతిరేకించుతుందని ఆయన అన్నారు.

కొత్త కార్యవర్గం

కమ్యూనిస్టు మార్క్సిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖకు ఎం హనుమంతరావు ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నిక అయినారు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పదానికి ఎన్ ప్రసాదరావు, ఉ రామం. ఎల్. వి గంగాధరరావు బి ఎస్ రెడ్డి, ఎం. నుబ్బారావు, పి సత్యనారాయణ ఎన్నికయినారు ఇరవైఏడుమంది సభ్యులతో రాష్ట్ర కమిటీని కూడా ఎన్నుకున్నారు

భారత, రష్యాలపై తిరిగి చైనా నిందారోపణలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 7 (పి.టి.ఐ)

భారత పాకిస్తాన్‌ల మధ్య యుద్ధానికి భారత, రష్యాలపై నిందారోపణలు బంగ్లాదేశ్‌ను గుర్తించినందుకు భారతదేశంపై నిందారోపణలతో వ్యతిరేక ప్రచారాన్ని చైనా కొనసాగించినదని హాంకాంగ్‌నుండి రాయిటర్ విలేకరి తెలుపుతున్నారు. బాకా పత్రికలలో భారతదేశాన్ని చైనా తీవ్రంగా విమర్శించినదని రాయిటర్ విలేకరి పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించడం [illegible] రాజ్యవిస్తరణ [illegible] నిదర్శనమని పెకింగ్ రేడియో [illegible] వించిన [illegible] అభివృద్ధి నిరోధకుడు [illegible] సవరం చేయడానికి అమెరికా పాకిస్తాన్‌లో జోక్యం చేసుకోవడానికి భారత ప్రభుత్వం యత్నించిందనీ అందులో బంగ్లాదేశ్‌ను గుర్తించడంలో అశ్చర్యంలేదనీ పెకింగ్ రేడియో బాబోయింది

పాకిస్తాన్ వైఖరిని విమర్శిస్తూ సోవియట్ యూనియన్ చేసిన ప్రకటనను పీపుల్స్ డెయిలీ వ్యతిరేక వస్తువిచి ఒకదేశ అంతరంగిక వ్యవహారం రెండు దేశాల మధ్య ఉద్రిక్తతకు ఎలా కారణమౌతుందని అన్నది

బంగ్లాదేశ్ పునర్నిర్మాణానికి ఆర్థిక సహాయం

మిత్రదేశాలనుండిస్వీకరించగలమని హుసేన్‌అలీ వివరణ

కలకత్తా, డిసెంబర్ 7 (యు.ఎన్ ఐ)

భారత బంగ్లాదేశ్ ప్రభుత్వాలమధ్య త్వరలో స్నేహ సహకార ఒప్పందంజరిగే అవకాశం ఉన్నది.

భారత దేశంలోని బంగ్లాదేశ్ హైకమిషనర్ హుసేన్ అలీ ఈ విషయాన్ని తెలిపారు. ఈ దేశాలు రెండు ఆర్థిక తదితర రంగాలలో సహకరించు కొనగలవని ఆయన అన్నారు.

మిగతామిత్రదేశాలుకూడా బంగ్లాదేశ్‌ను గురించడంలో ముందుకు రాగలవనితాము ఆశిస్తున్నట్టు హుసేన్‌అలీతెలిపారు. మిగతా మిత్రదేశాలు ఏవి అని పశ్నించగా సోవియట్ యూనియన్ ఇతర దేశాలు అని ఆయన అన్నారు బంగ్లాదేశ్ కామన్‌వెల్త్‌లో కొనసాగాలో లేదో తమ ప్రభుత్వం ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు నిర్ణయించగలరని ఆయన నూచించారు.

ముజీబ్‌నగర్ బంగ్లాదేశ్ ప్రభుత్వానికి తాత్కాలిక రాజధాని మాత్రమేనని ఢాకా నగరమే బంగ్లాదేశ్ రాజధాని కాగలదని ఆయన వివరించారు.

బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో చైనా జోక్యం కలిగించుకుంటుందని తాము తలపడం లేదని ఒక వేళ చైనా జోక్యం కల్పించుకుంటే దానితో కూడా పోరాడటానికి సిద్ధమేనని హుసేన్‌అలీ తెలిపారు.

బంగ్లాదేశ్ పునర్నిర్మాణానికై మిత్రదేశాల నుండి ఆర్థిక సహాయాన్ని తమ దేశ ప్రభుత్వం స్వీకరించుతుందని కూడా ఆయన నృష్టం చేశారు

భారతదేశంతో కలసి పాకిస్తాన్ సైనిక దురాక్రమణను పూర్తిగా అశక్తంగా నిర్మూలించడానికి బంగ్లాదేశ్ ప్రజలు కృత నిశ్చయులై ఉన్నారని పాకిస్తాన్ వాయుకలను పశ్చిమ పాకిస్తాన్ ప్రజలే శిక్షించ చేయాలని హుసేన్‌అలీ తెలిపారు

ఎడ్వర్డ్ హీత్‌కు ప్రధాని ఇందిర లేఖ

లండన్, డిసెంబర్ 7 (రాయిటర్)

బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్‌కు భారత ప్రధాని శ్రీమతి ఇందిర నుండి నిన్న ఒక లేఖ అందింది.

అధికార ప్రతినిధి ఒకరు ఈ విషయం తెలియజేసారు. అయితే లేఖలోని విషయాలేమిటో ఆయన వెల్లడి చేయలేదు

భారత రాయబారి శ్రీ వంత్ నిన్న బ్రిటిష్ విదేశాంగమంత్రి అలెక్ డగ్లస్ హ్యూమ్‌ను కలుసుకున్నారు.

భారత-పాకిస్తాన్‌ల మధ్య యుద్ధ పరిస్థితి గురించి బ్రిటన్ సరైన అవగాహనకు రావాలని కోటి మంది శరణార్థులంకతో పరిస్థితులు ఎలా ప్రారంభ మయ్యాయో గుర్తించుకోవాలని భారత దేశం కోరుతున్నదని ఆయన వ్యక్తిగా విలేకరులతో అన్నారు.

భారత పాకిస్తాన్లు సమ్మతిస్తే ఇండోనీషియా మధ్యవర్తిత్వం

జకార్తా డిసెంబర్ 7 (రాయిటర్)

భారత పాకిస్తాన్లు అంగీకరించే పక్షంలో ఇండోనీషియా మధ్యవర్తిత్వాన్ని నెరపడానికి సంకల్పించినది

ఇండోనీషియా అధ్యక్షులు సుహార్తో అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం జరిగిన అనంతరం అధ్యక్ష భవన ప్రతినిధి వ్యక్తిగతంగా మాట్లాడుతూ భారత ఉపఖండంలో జరుగుతున్న ప్రస్తుత పోరాటానికి శాంతియుతమైన పరిష్కారాన్ని అన్వేషించడానికి ఇండోనీషియా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. పాక్ అధ్యక్షులు యాహ్యాఖాన్ నుండి ప్రత్యేక సందేశం అందిన తరువాత సుహార్తో ఈ వర్తమాన పరిస్థితిపై ప్రతిపాదన చేశారు.

జెస్సూర్ పతనం

(1వ పేజీ తరువాయి)

లంగా పురోగమిస్తున్న మన సేనలు పాక్ గడ్డ దేరాయి మేఘ్నా ముఖద్వారంలో పాకిస్తాన్ సైనిక స్థావరంఉన్నప్రదేశమైన నదీ రేవుకు సుమారు 40కిలోమీటర్ల దూరాన పాకిగంజ్ ఉన్నది

జెస్సోర్‌వద్ద పోరాటాన్ని గురించి చెబుతూ, ఐ కర్లతోటి మందు గనులతోటి కట్టుదిట్టం గాఉన్న కంటోన్మెంట్ రక్షణ శ్రేణులను ఛేదించుకుని మనబలాలు ముందుకు చొచ్చుకువెళ్ళాయి జెస్సోర్ కంటోన్మెంట్‌నుండి పటణంనుండి శత్రు బలాలను తుడిచిపెట్టే నిమిత్తం విమానాశ్రయంవద్ద మనసేనలు తీవ్రపోరాటంజరుపుతున్నారు

దినాజ్‌పూర్‌పట్టణ హిల్లి ప్రాంతంలో కట్టుదిట్టంగాఉన్న పాకిస్తాని రక్షణ స్థావరాలవద్ద తీవ్ర సమరం సాగుతున్నది.

మైమన్‌సింగ్ రంగంలో జమాల్‌పూర్ పరిసరాలకు మనసేనలుచేరాయి యమునా నదిపై కల జగన్నాథ్‌గంజ్ మార్గంలోకలిగి పటణంలోశత్రు బలాలను నిశ్శేషం చేసే నిమిత్తం మన బలాలుఇంకా పోరాడుతూనే ఉన్నాయి అది మన వశమైనే నదివద్ద మటిఒడ్డు నకలలో గాకు అభిముఖంగా పురోగమించడానికి మార్గం సుగమమవుతుంది.

సిల్హెట్ రంగంలో సునామ్‌గంజ్ పట్టణాన్ని విముక్తి చేయడంతో బంగ్లాదేశ్ ఉత్తర ప్రాంతంలోని విస్తృత భూభాగం నుండి పాక్‌సేనల గొంతు వేత పూర్తి అయినది.

బయంటిపూర్‌ను విముక్తి చేసి సిల్హెట్‌కు అభిముఖంగా మనబలాలు పురోగమిస్తున్నాయి సిల్హెట్‌కు దక్షిణాన కలల మౌల్వీబజార్‌లో శత్రుసేనలతో మన బలాలు పోరాడుతున్నాయి

జెస్సూర్, సిల్హెట్, మైమన్‌సింగ్‌లను భారత సైనికులు బంగ్లాదేశ్ స్వాతంత్ర యోధులు స్వాధీనం చేసుకున్నారు.

ఢాకా నగరంలోని బంగ్లాదేశ్ హైకమిషనర్ హుసేన్ అలీ ఈ విషయాన్ని తెలిపారు. ఈ దేశాలు రెండు ఆర్థిక తదితర రంగాలలో సహకరించు కొనగలవని ఆయన అన్నారు.

మిగతామిత్రదేశాలుకూడా బంగ్లాదేశ్‌ను గురించడంలో ముందుకు రాగలవనితాము ఆశిస్తున్నట్టు హుసేన్‌అలీతెలిపారు. మిగతా మిత్రదేశాలు ఏవి అని పశ్నించగా సోవియట్ యూనియన్ ఇతర దేశాలు అని ఆయన అన్నారు బంగ్లాదేశ్ కామన్‌వెల్త్‌లో కొనసాగాలో లేదో తమ ప్రభుత్వం ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు నిర్ణయించగలరని ఆయన నూచించారు.

ముజీబ్‌నగర్ బంగ్లాదేశ్ ప్రభుత్వానికి తాత్కాలిక రాజధాని మాత్రమేనని ఢాకా నగరమే బంగ్లాదేశ్ రాజధాని కాగలదని ఆయన వివరించారు.

బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో చైనా జోక్యం కలిగించుకుంటుందని తాము తలపడం లేదని ఒక వేళ చైనా జోక్యం కల్పించుకుంటే దానితో కూడా పోరాడటానికి సిద్ధమేనని హుసేన్‌అలీ తెలిపారు.

బంగ్లాదేశ్ పునర్నిర్మాణానికై మిత్రదేశాల నుండి ఆర్థిక సహాయాన్ని తమ దేశ ప్రభుత్వం స్వీకరించుతుందని కూడా ఆయన నృష్టం చేశారు

భారతదేశంతో కలసి పాకిస్తాన్ సైనిక దురాక్రమణను పూర్తిగా శాశ్వతంగా నిర్మూలించడానికి బంగ్లాదేశ్ ప్రజలు కృత నిశ్చయులై ఉన్నారని పాకిస్తాన్ వాయుకలను పశ్చిమ పాకిస్తాన్ ప్రజలే శిక్షించ చేయాలని హుసేన్‌అలీ తెలిపారు

అమెరికా పార్లమెంటు సభ్యుని ఔదార్యం

వాషింగ్టన్ డిసెంబర్ 7 (ఎ పి)

అమెరికా అధ్యక్షపదవికి పోటీ చేయడానికి రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థిత్వానికై వయత్నిస్తున్న ప్రతినిధుల సభ సభ్యుడు పాల్ మెక్లాస్కీ తాను, తన సలుగురు పిల్లలు ఆరునెలలపాటు వారానికొకపూట భోజనం మానకొని తద్వారా ఆదాచేసిన డబ్బును తూర్పు బెంగాల్ సహాయనిధికి విరాళం యివ్వదలచినట్టు ప్రకటించారు

తనపిలి, వారానికొకపూట - బుధవారంనాడు - భోజనం మానాలన్న విజ్ఞప్తికి కాంగ్రెస్ ఉభయసభల సభ్యులకు లేఖలు వ్రాయనున్నట్టుకూడా ఆయన తెలిపారు.

తమిళనాడులో త్వరలో కొత్త పన్నులు

మద్రాస్, డిసెంబర్ 7 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ శరణార్థుల సహాయ కార్యక్రమాల కోసమై విధాన సభ ప్రస్తుత సమావేశాలలోనే కొత్తపన్నులు ప్రకటించనున్నట్టు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్న ఇక్కడ పత్రికల వారితో చెప్పారు

ఖుల్నాకు కొనిపోతున్న పాక్ ట్రక్కులు మద్రాసు రేవులో స్వాధీనం

మద్రాసు. డిసెంబర్ 7 (పి టి ఐ)

ఒక డచ్ నౌకలో తూర్పు పాకిస్తాన్‌కు తీసుకొనిపోతున్న ట్రక్కులను ఇతర సామగ్రిని నేడు మద్రాసు రేవులో దింపి జప్తు చేసుకున్నారు

తూర్పు పాకిస్తాన్‌లోని ఖుల్నాకు వెళ్ళవలసిన ఈ సామగ్రి ఇరవై ట్రక్కుల మేరకు ఉంటుంది.

బంగ్లాదేశ్‌లో పరిణామాల చరిత్ర

1971 మార్చి 26:- బెంగాలీలపై పాక్ సైనికులు కాల్పులు జరిపారు. షేక్ ముజీబుర్ రహమాన్‌ను ఖైదీగా పట్టుకున్నట్టు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించినది.

మార్చి 28:- మేజర్ జియాఖాన్ నాయకత్వాన తాత్కాలిక బంగ్లాదేశ్ ప్రభుత్వం ఏర్పాటయినట్టు స్వతంత్ర బంగ్లా రేడియో ప్రకటించినది

మార్చి 30:- మేజర్ జియాఖాన్ తనకు తానుగా బంగ్లాదేశ్ సర్వసైన్యాధిపతిగా ప్రకటించుకుని షేక్ ముజీబ్ పదాన బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని ప్రకటించారు. "షేక్ ముజీబుర్ రహమాన్ నాయకత్వాన సార్వభౌమిక న్యాయ ప్రభుత్వాన్ని మేము ఏర్పాటు చేసుకున్నాము మా దేశాన్ని గురించవలసిందిగా ఇతర దేశా

ప్రకటన
మెసర్స్ కార్ఖానా జిందాతిలిస్మాత్

జిందాతిలిస్మాత్ మాత్రమే 10.12.71 నుంది 11-1-1972 (సా. 5.00 గం.) వరకు తగ్గింపు అమ్మకం గురించి ప్రకటిస్తున్నారు. కైనపేర్కొన్న తేదీలోపు వచ్చిన ఉత్తర్వులకైన మాత్రమే ఇంతకుపూర్వం ప్రకటించిన 6% తగ్గింపునకు బదులు 12% తగ్గింపు గలదు. ఇతర నిబంధనలు, అమ్మకం షరతులు మామూలే.

మేనేజింగ్ పార్టనర్
కార్ఖానా జిందాతిలిస్మాత్,
హైదరాబాద్ ఆం.ప్ర.

(A A)

ట్రాక్టర్ల అమ్మకం

ప్రాధాన్యత పద్ధతులైన హయ్యర్ హెచ్.పి. రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వారికి యునైటెడ్ కింగ్‌డమ్ తయారీ ట్రాక్టర్లు 45.5 హెచ్.పి (మానీపెక్యూనన్) ఎమ్ ఎస్ 135 కొన్ని లభిస్తాయి. ట్రాక్టర్ ఖరీదు రు 48 000/- మాత్రం. అభిలాషగల వ్యవసాయదారు తేలాయింపునకు తమ అనుమతి లెటర్లను దిగువ తెల్పిన వారికి 15-12-71 తేదీలోపు పంపవలెను.

(సం) చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎగ్రో ఇండస్ట్రీస్
కార్పొరేషన్ లిమిటెడ్
10-2-3, ఏ. సి. గార్డ్స్ హైదరాబాద్-4

గొప్ప ఆఫర్
న్యూయార్క్‌కు విమానంలో వెళ్ళి తిరిగివచ్చుటకు
మొదటి బహుమతి
మరియు 50 బహుమతులు
ఇవి అన్ని మీరు రు: 25/-లు విలువ వస్త్రాల కొనేటెడల లభిస్తాయి
మీకు ఒక ఉచితకూపన్ యివ్వబడును మీకూపన్ గలుపొందేవరకు నిరీక్షించండి
గొప్ప బహుమతి: 26-1-72న డ్రా
ఈ సదవకాశం: మిమ్మల న్యూయార్క్‌వరకు రానికూడా తీసుకొని వెళ్ళగలదు
రు: 25/- కొనుగోలుకు ఒక కూపన్
రు: 100/- నాలుగుకూపన్లు: ఎక్కువ కూపన్లకు ఎక్కువ అవకాశాలు గలవు
"చీరల కేంద్రంలో" ప్రవేశించి కొనండి:
శారీ ఎగ్జిబిషన్
సి.ఎల్.ఎస్. బుక్‌షాపు పైన, సూపర్‌బజార్ ప్రక్కన,
రాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాద్ ఫోన్: 56210
లేదా
Fashions
లేడీ హైదరీక్లబ్ ఎదుట, అమీర్‌బాగ్, హైదరాబాద్ ఫోన్: 88184

కాసిగిన్ నేడు రష్యా తిరిగి రాక

మాస్కో డిసెంబర్ 7 (ఏ ఎస్ పి)

నార్వేలో పర్యటిస్తున్న సోవియట్ యూనియన్ ప్రధాని అలెక్సీ కాసిగిన్ గురువారం బదులు రేపే రష్యా చేరుకుంటున్నట్టు నిన్న ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

ఇన్ఫ్లుయెంజా వ్యాధితో బాధపడుతున్నందున ఆయన తన అధికార కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. అయితే అంతకు ముందు ఇక్కడి యుద్ధ స్మారక చిహ్నంపై ఆయన పుష్పగుచ్ఛాన్ని ఉంచారు.

ఆయన నార్వేకు రాకపూర్వం డెన్మార్క్‌లో వారుగు రోజుల అధికార పర్యటన జరిపారు.

కాసిగిన్‌కు ఇన్ఫ్లుయెంజా సోకడం వల్లనే ఆయన ఒకరోజు ముందుగా సోవియట్ యూనియన్ బయలుదేరి వెళ్ళుతున్నట్టు నార్వే విదేశాంగ మంత్రి చెప్పారు.

బంగాదేశ్‌కు పూర్తి సహాయానికై కొండాలక్ష్మణ్ సూచన

హైదరాబాద్ డిసెంబర్ 7 (పి టి ఐ)

బంగ్లాదేశ్ గుర్తింపువల్ల పూర్తి దేశం ముందుకు సుముఖంగా ఉన్నా ఏదుత్వం కొన్ని కీలకమైన కారణాలవల్ల ఇంత కాలం జాప్యం చేయవలసి వచ్చినదని బంగ్లాదేశ్ పరిగణన అందరికీ హర్షకారకమని మాజీమంత్రి కొండాలక్ష్మణ్ బాపూజీ అన్నారు.

బంగ్లాదేశ్‌ను భారత ప్రభుత్వం గుర్తించినది కావున ఇప్పుడు అది త్వరలో కోలుకొనడానికి అన్నివిధాలా సహాయపడాలని ఉన్నత అధికారులకొరకు భారత దేశం చేసిన త్యాగాలను స్మరించడం గమనార్హమని శ్రీ కొండాలక్ష్మణ్ అన్నారు.

యుద్ధ చర్యలవల్ల ప్రమాదం ఉన్నదృష్ట్యా పరిశ్రమలకు త్వరలో భీమాపథకం

కేంద్రం ప్రకటించనున్నట్టు టాటా ప్రకటన

బొంబాయి, డిసెంబర్ 7 (పి.టి.ఐ)

యుద్ధచర్యలవల్ల నష్టం వాటిలే ప్రమాదంఉన్న దృష్ట్యా పరిశ్రమలకు భీమాపథకాన్ని తిరిగి ఏ క్షణంలోనైనా ప్రవేశపెట్టవచ్చని ప్రముఖ పారిశ్రామికవేత్త జె.ఆర్.డి. టాటా నిన్న ఇక్కడ చెప్పారు.

కేంద్రప్రభుత్వం ఏక్షణంలోనైనా ప్రకటనచేయవచ్చని తనకుతెలిసినదని ఆయన చెప్పారు.

1965వ సంవత్సరంలో భారత, పాకిస్తాన్‌ల మధ్య సంఘర్షణజరిగినప్పుడు ఆ పథకం ప్రవేశపెట్టారు. పారిశ్రామిక వ్యవస్థలోని అన్ని విభాగాలకు అప్పుడు ఆ నిర్బంధ పథకాన్ని ప్రవేశపెట్టారు.

సౌరాష్ట్రలోని ఓడరేవునకు ఏడుమైళ్ళ దూరంలోనేఉన్న మిఠాపూర్‌లోని టాటా కెమికల్స్ ఫ్యాక్టరీపై పాక్‌విమానాలు మొన్న మూడుపార్లు దాడులు జరిపాయి. ఫ్యాక్టరీలో పారరక్షణ ఏర్పాట్లు చేస్తున్నట్టు టాటా తెలిపారు.

బంగ్లాదేశ్ పరిగణనకు దారి తీసిన తాజుద్దీన్ లేఖ

న్యూఢిల్లీ డిసెంబర్ 7 (పి టి ఐ)

పాకిస్తాన్ అధ్యక్షులు యాహ్యాఖాన్ దుష్ట వక్రాలను దుస్సాహసాన్ని ఆపివేయడానికి సమర్థిగా కృషి చేస్తామని బంగ్లాదేశ్ ప్రభుత్వం నిన్న భారత ప్రభుత్వాన్ని కోరింది.

బంగ్లాదేశ్ ప్రభుత్వం నిన్న భారత ప్రభుత్వానికి ఇచ్చిన హామీని పురస్కరించుకొనే భారత ప్రభుత్వం బంగ్లాదేశ్‌ను నేడు గుర్తించడం జరిగింది. బంగ్లాదేశ్ ప్రధాని తాజుద్దీన్ అహ్మద్ నిన్న భారత ప్రధానికి వ్రాసిన లేఖలో పరస్పరం దౌత్య సంబంధాలను ఏర్పరుచుకొనడం ద్వారా ఉభయ దేశాలు తమని పాకిస్తాన్ సైనిక బలాన్ని దీటుగా ఎదుర్కొనగలవని నొక్కి చెప్పారు. ఆ లేఖను నేడ ఉదయం ప్రధాని శ్రీమతి గాంధీ పార్లమెంటుకు అందజేసినది.

తాజుద్దీన్ అహ్మద్ ఆ లేఖలో తమ దేశాన్ని పరిత్యాగ్ భారత దేశం వెంటనే గుర్తించాలని కోరారు.

గత ఏప్రిల్ 24 న బంగ్లాదేశ్ స్వాతంత్ర్య ప్రకటన జరిగినప్పుడు కూడా తాజుద్దీన్ అహ్మద్ తమ దేశాన్ని గుర్తించమని భారత ప్రభుత్వాని కోరారు. తాజుద్దీన్ అహ్మద్ ఈ నెల నాలుగవ తేదీన వ్రాసిన లేఖలో డిసెంబర్ 3 వ తేదీన పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం భారతదేశంపై యుద్ధాన్ని ప్రారంభించడంపై తమ దుఃఖాన్ని వ్యక్తం చేశారు.

నిక్సన్ వైఖరి మారే సూచన

కరుణానిధి ఆశాభావం

మద్రాస్, డిసెంబర్ 7 (యు ఎన్ ఐ)

అమెరికా ప్రజల అభిప్రాయం భారత దేశానికి అనుకూలంగా ఉండడంవల్లను అదేశంలో ఎన్నికలు సమీపిస్తున్నందువల్లనూ నిక్సన్ వైఖరిలో మార్పురాగలదని ఇటీవల అమెరికానుంచి తిరిగివచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం కరుణానిధి విధాన సభలో నిన్న అభిప్రాయపడ్డారు.

అమెరికా త్వరలో బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించే అవకాశం లేకపోలేదని ఆయన అన్నారు.

శరణార్థుల కోసం మరో 100కోట్లకై లోక్‌సభకు అభ్యర్థన

న్యూఢిల్లీ, డిసెంబరు 7 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్‌నుంచి మార్చి 25వ నాటినుండి వచ్చిన 9లక్షల శరణార్థుల కోసం మరో 100కోట్లు మంజూరుచేయాలని ప్రభుత్వం లోక్‌సభను అర్థించింది.

పనం బలప్రయోగానికి పూనుకొన్నామని నిక్సన్ విచారం

వాషింగ్టన్ డిసెంబర్ 7 (రాయిటర్)

భారతదేశం పాకిస్తాన్‌పై బలప్రయోగం జరిపినందుకు అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నిన్న ఆందోళన ప్రకటించారు. నిక్సన్ అంతకుముందే, ఉపఖండంలో యుద్ధపరిస్థితి గురించి తన ప్రధాన సలహాదారులతో సంభాషణలు జరిపారు.

కెనడా ప్రధాని పియరీ ఎలియట్ ట్రూడోతో సంయుక్త పరిస్థితి, అంతర్జాతీయ అర్థిక సమస్యలపై జరిపిన చర్చలలో నిక్సన్ భారత దేశాన్ని విమర్శించారు.

అమెరికా విదేశాంగమంత్రి విలియమ్ రోజర్స్ ఆ తర్వాత రక్షణమంత్రి డేవిడ్ పాకార్డ్, కేంద్ర గూఢచార సంస్థ (సి.ఐ.ఏ) డైరెక్టర్ రిచర్డ్ హెల్మ్స్ అమెరికా యుద్ధశాఖ కార్యాలయ కార్యాలయ అధ్యక్షుడు జనరల్ విలియమ్ వెస్ట్‌మోర్‌లాండ్‌లతో నిక్సన్ అంతకుముందు సంప్రదించారు.

భారత-పాకిస్తాన్ యుద్ధంవల్ల నిక్సన్ తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని అంతర్జాతీయ రంగంలో ఇటీవల వ్యక్తమైన సుముఖమైన ధోరణికి భిన్నంగా ఒక స్వతంత్ర దేశం పై భారతదేశం బలప్రయోగం "జరుపడం దురదృష్టకరమైన సంఘటన"గా కెనడా ప్రధానితో చెప్పారని వైట్ హౌస్ పత్రికా కార్యదర్శి చెప్పారు.

పాకిస్తాన్‌తో సంబంధించిన పోరాటం గురించి భారతదేశాన్ని నిందించడం, రక్షణసహాయాన్ని ఆర్థిక సహాయాన్ని నిలుపు చేయడం ద్వారా అమెరికా సాధించదలచిన లక్ష్యమేమిటని ఒకవిలేకరి పత్రికా కార్యదర్శిని ప్రశ్నించారు. ఏదోసాధించాలని అమెరికా అనుకోవడంలేదని, ప్రతిత్వంగొన్న చర్యలు నిక్సన్ వైఖరికి అనుగుణంగా ఉన్నాయని పత్రికా కార్యదర్శి జవాబు చెప్పారు.

తూర్పుబెంగాల్‌లో ఏర్పడిన సంక్షోభం కారణంగా భారతదేశానికి కొన్ని సమస్యలు ఉత్పన్నమైన మాట నిజమేననీ కాని పరిస్థితిని ఎదుర్కోవడానికిగాను సాయుధ సంఘర్షణ పూనుకోవలసినంత అగత్యం ఏమిటో అమెరికాకు అర్థంకావడం లేదనీ వైట్‌హౌస్ ప్రతినిధి అన్నారు. ముఖాముఖి చర్చలద్వారా సమస్యను పరిష్కరించుకోవడం ఉత్తమమార్గమని అందువల్లనే కాల్పుల విరమణ సేనల ఉపసంహరణకు అమెరికా ప్రతిపాదన చేసిందని ఆ ప్రతినిధి చెప్పారు.

ముజీబుర్ రహమాన్‌ను తక్షణం విడుదల చేయాలని డిమాండు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6 (పి టి ఐ)

నిర్వహణకాక స్వతంత్ర దేశాధిపతి అయిన షేక్ ముజీబుర్ రహమాన్‌ను నిర్బంధంలో ఉంచే అధికారం యాహ్యాఖాన్‌కులేదని, ఆయనను తక్షణం విడుదల చెయ్యాలని బంగ్లాదేశ్ మిషన్ ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు.

బంగ్లాదేశ్‌లోని సైనికులందరూ ఒకే ఒక్క వ్యక్తికోసం నశించిపోవడంయాహ్యాఖాన్‌కు ఇష్టంలేకపోతే ఆయన లొంగిపోవాలని కూడా ఆ ప్రతినిధి అన్నారు.

నిజామాబాద్‌లో అగ్నిప్రమాదం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ డిసెంబర్ 7

పలంగ్ మొహల్లా ప్రాంతంలో ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించింది. ఒకఇల్లు నాలుగు వరుసల కొట్టాలు కాలిపోయాయి ఈ ప్రమాదంలో 2 ఎద్దులతోపాటు రెండు వందల రూపాయల కరెన్సీ నోటు తగులబడిపోయాయి. ఇదే సమయం చూచిన దొంగలు పక్క ఇంటిలో ప్రవేశించి పదకొండు తులాల విలువైన బంగారు ఆభరణాలు గల చిన్న పెట్టెను ఎత్తుకుపోయారు.

అగ్ని ప్రమాద సమాచారం అందిగానే అగ్నిమాపక దళం వారు వచ్చి మంటలను ఆర్పివేసారు.

రక్షణ నిధికి తమిళనాడు మంత్రుల విరాళాలు

మద్రాసు డిసెంబర్ 7 (యు.ఎన్.ఐ)

జాతీయ రక్షణ నిధికి తమిళనాడు మంత్రులు ఒక్కొక్కరు ఒకవందల రూపాయలు విరాళంగా ఇచ్చారు.

ప్రతి జాతీయ సమస్యకు దేశరక్షణ నిధికి జీతం వందనుండి మూడువందల రూపాయలవరకు విరాళంగా ఇవ్వగలరనిముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న విధానసభలో తన ఆశాభావం వ్యక్తం చేసారు.

డబ్బు లభిస్తుంది

పాత, కొత్త పరిశ్రమలు పెద్ద వాటాదారులు ఆయిల్‌మిల్స్, గిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలు, వస్త్రాలు చీరలు వండింగ్ ప్రెస్సెస్, పరిశ్రమలు వ్యాపార భవనాలు, భూములు, మొదలగునవి తాకట్టుపెట్టి సంతమైన వడ్డీపైన; సులభమైన వాయిదా సౌకర్యాలకు

సంప్రదించండి: ఉ 11-00 నుండి సాయంత్రం 4-00 గంటలు లేదా వ్రాయండి.

ISHWAR M. PATEL
315-G Newcharni Road.
3rd. Floor. Block No: 10.
BOMBAY-4. Telephone: 382016.

Today Last Day For Admissions
for GOVT: OF INDIA & A. P. STATE — RECOGNISED DIPLOMAS & DEGREES.

EMPLOYED, UNEMPLOYED & ROTATIONAL SHIFT CANDIDATES
BOYS & GIRLS PERSONAL & BY POST

